

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 317 | పేజీలు - 08 | వెల - 05/- | శనివారం 14-11-2026



సీఐఐ సదస్సు విజయవంతం..

సిబ్బందికి సీఎం అభినందనలు

- తుపానులు మరియు ఎన్నికల వేళ సిబ్బంది అంకితభావాన్ని కొనియాడిన వైనం
- సదస్సు నిర్వహణలో ఉద్యోగులు కొత్త బెంచ్‌మార్క్ సృష్టించారని వ్యాఖ్య
- విశాఖను పరిశుభ్రంగా ఉంచిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఐఎన్ఎస్ డేగా వద్ద ఘన వీడ్కోలు



విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 31వ సీఐఐ (జ××) భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సదస్సును దిగ్విజయం చేసిన వివిధ శాఖల సిబ్బందికి విశాఖలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సీఎం స్వయంగా పాల్గొని ప్రశంసలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అధికారులు, ఉద్యోగులు అద్భుతమైన టీమ్ స్పిరిట్‌తో పనిచేసి సదస్సును విజయవంతం చేశారని కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఇటీవల అర్నబ్, మురసు తుపానులు వచ్చిన క్లిష్ట సమయాల్లోనూ ఉద్యోగులు రాత్రింబవళ్లు శ్రమించారని గుర్తుచేశారు. ఆ వెంటనే సీఐఐ భాగస్వామ్య సదస్సును కూడా ఇంత సమర్థవంతంగా, భారీ స్థాయి

మిగతా 2లో

ఆపరేషన్ సిందూర్‌తో ప్రైవేటు భద్రతా

సిబ్బంది ప్రాధాన్యం!

● దేశంలో కోటి మందికి పైగా ఈ రంగంలో పనిచేస్తున్నారన్న ద్వివేది ● వారి అనుభవానికి గుర్తింపు, నైపుణ్యాలకు ధ్రువీకరణ కల్పించాలని సూచన ● పోలీసు, అగ్నిమాపక విభాగాలతో సమన్వయం పెంచాలని వ్యాఖ్య ● వివిధ సంస్థలు సమన్వయంతో పనిచేయడం వల్లే రక్షణ సాధ్యమైందని వెల్లడి ● భౌతిక ప్రపంచంతో పాటు డిజిటల్ రంగం, ప్రజల ఆలోచనా విధానాల్లోనూ సంఘర్షణలు జరుగుతున్నాయని ద్వివేది



దేశ రక్షణలో ప్రైవేటు భద్రతా సిబ్బంది కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. వీరిలో ఎక్కువ మంది మాజీ సైనికులేనని, భవిష్యత్తులో జరిగే యుద్ధాల్లో సైన్యం, పోలీసు బలగాలతో పాటు వీరి పాత్ర కూడా అంతే ముఖ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలో శుక్రవారం సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీ (క్యాప్సీ) నిర్వహించిన 21వ వార్షిక భద్రతా నాయకత్వ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో కోటి మందికి పైగా ప్రైవేటు భద్రతా సిబ్బంది 35 వేలకుపైగా సంస్థల్లో

మిగతాది 2లో

జేఈఈ మెయిన్-

-2027 దరఖాస్తుపై ఎన్‌టీఏ కీలక సూచనలు

● ఆధార్ స్థితి, జాతీయత ఆధారంగా కేటగిరీ ఎంపికపై సూచనలు ● భారత పౌరులు, ఆధార్ కార్డు కలిగిన ఎన్నారైలు 'ఇండియన్ నేషనల్స్' కేటగిరీ ● విదేశీ పౌరులు, ఓసీఐ కార్డుదారులు 'ఫారిన్ నేషనల్స్' విభాగం కిందకు ● పాస్‌పోర్టు ఉండి, ఆధార్ కార్డు లేని ఎన్నారైలు 'ఎన్నారైస్ హేవింగ్ నో ఆధార్' కేటగిరీ ● జేఈఈ మెయిన్-2027 తొలి విడత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 22 చివరి తేదీ



జేఈఈ మెయిన్-2027 దరఖాస్తు ప్రక్రియలో ఆధార్ స్థితి, జాతీయత ఆధారంగా ఏ కేటగిరీని

పెట్టుబడులకు

తెలంగాణ అనుకూల రాష్ట్రం

● డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ● సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులకు ఆహ్వానం ● మౌలిక సదుపాయాలు, మానవ వనరులపై సదస్సులో చర్చలు ● చర్చలు, సంప్రదింపులతో మెరుగైన విధానాల రూపకల్పన



హైదరాబాద్, నవంబర్ 14: తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, అనువైన వాతావరణం నేపథ్యంలో రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతమని ప్రపంచానికి చాటిచెప్పడమే లక్ష్యంగా ప్రభుత్వం భారత్ సమ్మిట్ నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు.

హైదరాబాద్‌లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్, కేంద్ర మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ కుర్షీద్, పలువురు ఎంపీలతో కలిసి బోధి పెవిలియన్‌లో సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను ప్రపంచానికి వివరించేందుకు భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు.గతేడాది కూడా భారత్ సమ్మిట్ నిర్వహించామని, పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ సదస్సుకు జాతీయ స్థాయిలోనే కాకుండా సుమారు 70 దేశాలకు చెందిన వివిధ రంగాల నిపుణులు, మంత్రులు, పర్యావరణవేత్తలు,

మిగతాది 2లో

ఏపీలో తొలి దశ గ్రామ పంచాయతీ

ఎన్నికలు..

నవంబర్ 15 నుంచి 17 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ

నవంబర్ 26న పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు

షెడ్యూల్ విడుదలతో గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతావరణం



ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రంలో తొలి విడత ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటనతో పల్లెల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు సిద్ధమవుతున్నారు.

మిగతాది 2లో

ఫీజు బకాయిల

పై చంద్రబాబుపై షర్మిల ఫైర్

● రాష్ట్రంలో ఫీజు బకాయిలు రూ.6,400 కోట్లు దాటాయన్న షర్మిల ● అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో క్లియర్ చేస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్న ● ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఈ పథకం నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్

మిగతాది 2లో

స్పేస్ రంగానికి ఏపీని కేరాఫ్ అడ్రస్‌గా

మార్చడమే లక్ష్యం

● రాకెట్ విడిభాగాల తయారీ సంస్థలకు భారీ ప్రోత్సాహం ● ఏపీ పనితీరులోని వేగమే మన అతిపెద్ద బలం అని వెల్లడి ● దేశంలోనే ప్రత్యేకంగా డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ పాలన ● పరిశోధనలు మరియు అంతరిక్ష ప్రయోగాల వ్యయం తగ్గింపుపై దృష్టి



హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం

వస్తోంది..

ఇది తీవ్రమైన అసమతుల్యత: మహేశ్ కుమార్ గౌడ్

- హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2026
- అభివృద్ధి కేంద్రీకృతం కావడం తీవ్ర అసమతుల్యతకు నిదర్శనమన్న మహేశ్ కుమార్ గౌడ్
- ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పాలని పిలుపు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే సమాన అభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసమని, కానీ ప్రస్తుతం రాష్ట్ర ఆదాయంలో సుమారు 40 శాతం కేవలం హైదరాబాద్ నగరం నుంచే వస్తుండటం తీవ్రమైన అసమతుల్యతకు నిదర్శనమని టీపీసీసీ

మిగతాది 2లో

పెట్టుబడులకు తెలంగాణ అనుకూల రాష్ట్రం

నిపుణులు, మంత్రులు, పర్యావరణవేత్తలు, పెట్టుబడిదారులు, పాత్రికేయులు సహా సుమారు



వెయ్యి మంది ప్రతినిధులను ఆహ్వానించినట్లు తెలిపారు.

చర్చలు, సంప్రదింపులతో మెరుగైన విధానాలు

రెండు రోజులపాటు వివిధ అంశాలపై సదస్సులు నిర్వహించి, తీర్మానాలు చేయడం ద్వారా తెలంగాణలో ప్రజాస్వామిక, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చాటిచెప్పాలనుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. వివిధ రంగాల నిపుణులు భారత్ సమ్మిట్ నుంచి తిరిగి వెళ్లే సమయానికి తెలంగాణకు ప్రచారకర్తలుగా మారుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, మానవ వనరులు, వాతావరణం వంటి ప్రధాన అంశాలపై సదస్సులో చర్చలు జరుగుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని, సదస్సుల్లో అందరి అభిప్రాయాలను తెలుసుకుని అత్యుత్తమ విధానాలను అనుసరిస్తామని చెప్పారు.

గిగ్ కార్మికులకు దేశంలోనే అత్యుత్తమ విధానం

దేశంలో గిగ్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సీఎం అన్నారు. ముఖ్యంగా వేదిక ఆధారిత కార్మికులు, కొరియర్ సిబ్బంది, డ్రైవర్లు, గృహ కార్మికులు, ఇతర కార్మికులకు తగిన రక్షణ లేదని పేర్కొన్నారు. వారిని ఆదుకునే లక్ష్యంతో తెలంగాణ దేశంలోనే అత్యుత్తమ గిగ్ కార్మికుల విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.

గిగ్ కార్మికుల విధానాన్ని ఆవిష్కరించే కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ప్రభుత్వం ఆహ్వానించిందని చెప్పారు. రెండు రోజుల భారత్ సమ్మిట్‌లోనూ రాహుల్‌గాంధీ తన సందేశాన్ని వినిపిస్తారని తెలిపారు.

సమ్మిట్‌ను వ్యతిరేకించడం సమర్థనీయం కాదు

ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు సంబంధించి సన్నాహక కార్యక్రమం నిర్వహించి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను ఆహ్వానించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. గతంలో ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ప్రతిపక్ష నేత అటల్ బిహారీ వాజ్‌పేయిని దేశ ప్రతినిధిగా విదేశాలకు పంపించిన సందర్భాన్ని ప్రస్తావించారు. భారత్ సమ్మిట్‌ను గుడ్డిగా వ్యతిరేకించడం సమర్థనీయం కాదని రేవంత్‌రెడ్డి అన్నారు. అర్థరహితమైన ఆరోపణలతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. భారత్ సమ్మిట్‌పై ఎవరికీ అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు.

తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యం

సమ్మిట్‌పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం పేర్కొన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, తెలంగాణ ప్రత్యేకతలను ప్రపంచానికి పరిచయం చేయడం వంటి లక్ష్యాలతో భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సాంస్కృతికంగా, సాంకేతికంగా హైదరాబాద్ సాధించిన ప్రగతిని ప్రపంచానికి తెలియజేయడంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ సదస్సును నిర్వహిస్తున్నామని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రయత్నాలకు ఎవరూ అడ్డంకులు సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు.

జేఈఈ మెయిన్--2027
దరఖాస్తుపై ఎన్‌టీఏ కీలక సూచనలు

జాతీయత ఆధారంగా ఏ కేటగిరీని ఎంచుకోవాలో జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) స్పష్టత ఇచ్చింది. దేశీయ, విదేశీ అభ్యర్థులు దరఖాస్తు సమయంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా శుక్రవారం మార్గదర్శకాలు విడుదల చేసింది.

భారత పౌరులు, ఆధార్ కార్డు కలిగిన ఎన్నారైలు 'ఇండియన్ నేషనల్స్' కేటగిరీని ఎంచుకోవాలని ఎన్‌టీఏ సూచించింది. విదేశీ పౌరులు, ఓసీఐ కార్డుదారులు 'ఫారిన్ నేషనల్స్' విభాగాన్ని ఎంపిక చేసుకోవాలి. భారత పాస్‌పోర్టు ఉండి, ఆధార్ కార్డు లేని ఎన్నారైలు 'ఎన్నారైస్ హేవింగ్ నో ఆధార్' కేటగిరీని ఎంచుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు, జేఈఈ మెయిన్-2027 తొలి విడత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 22 చివరి తేదీ అని ఎన్‌టీఏ మరోసారి గుర్తుచేసింది. ఇప్పటివరకు 5.72 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని, 4.07 లక్షల మందికి పైగా పరీక్ష రుసుము చెల్లింపు పూర్తి చేశారని వెల్లడించింది. అభ్యర్థులు దరఖాస్తు పూర్తి చేసి, ఫీజు చెల్లించి, కన్ఫర్మేషన్ పేజీని డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది.

గుర్తింపు వివరాల్లో తప్పులు తలెత్తకుండా అభ్యర్థులు తమ సొంత డిజిలాకర్, జనపరిచయ్ లేదా ఈ-ప్రమాణ్ (మేరీ పెహచాన్) ఖాతాల ద్వారానే లాగిన్ కావాలని తెలిపింది. దరఖాస్తు నింపే ముందు డిజిలాకర్‌లో రీ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా తాజా వివరాలు పొందవచ్చని సూచించింది. దరఖాస్తులో అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ పదో తరగతి సర్టిఫికెట్ లేదా మార్కుల జాబితాలో ఉన్న వివరాలతో సరిపోవాలి. తాజా సమాచారం కోసం ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలించాలని కోరింది.

దరఖాస్తులో పొరపాట్లు చేసిన అభ్యర్థులకు ఎన్‌టీఏ వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే అప్లికేషన్ నంబర్ పొందినా, పరీక్ష రుసుము చెల్లించినా, తొలి విడత కోసం మరో కొత్త దరఖాస్తు సమర్పించేందుకు అనుమతించింది. అయితే కొత్త దరఖాస్తుకు ఫీజు చెల్లించి, కన్ఫర్మేషన్ పేజీ రూపొందించిన చివరి దరఖాస్తునే చెల్లుబాటైనదిగా పరిగణిస్తారు.

కొత్త దరఖాస్తు సమర్పించినప్పటికీ ఫీజు చెల్లించకపోతే, కన్ఫర్మేషన్ పేజీ రూపొందించకపోతే.. అంతకుముందు ఫీజు చెల్లించి కన్ఫర్మేషన్ పేజీ పొందిన దరఖాస్తే చెల్లుబాటవుతుంది. ప్రతి కొత్త దరఖాస్తుకు కొత్త అప్లికేషన్ నంబర్ కేటాయిస్తారు. ఫొటో, సంతకం సహా అన్ని వివరాలు, పత్రాలను మరోసారి నమోదు చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఆపరేషన్ సిందూర్‌తో ప్రైవేటు భద్రతా సిబ్బంది ప్రాధాన్యం

వేలకుపైగా సంస్థల్లో పనిచేస్తున్నారని ద్వివేది తెలిపారు. సాధారణ ప్రజలకు భద్రత అంటే ముందుగా కనిపించేది సైన్యం, పోలీసుల కంటే అపార్ట్‌మెంట్ గేటు వద్ద, బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద, ఆసుపత్రుల వద్ద విధులు నిర్వహించే సిబ్బందేనని చెప్పారు. విద్యుత్ కేంద్రాలు, బొగ్గు గనులు, పరిశ్రమలు, డేటా సెంటర్లు, ఓడరేవుల వంటి కీలక రంగాల్లోనూ వీరు భద్రత కల్పిస్తున్నారని వివరించారు. దేశ భద్రత కేవలం నియంత్రణ రేఖ వద్దే నిర్ణయం కాదని, అర్ధరాత్రి విద్యుత్ కేంద్రం గేటు వద్ద కూడా అంతే కీలకమని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌లో డ్రోన్లను అడ్డుకోవడంలో ఏ ఒక్క ఆయుధమో, సంస్థో పనిచేయలేదని ద్వివేది గుర్తుచేశారు. ఒక సంస్థ సెన్సర్లు, మరో సంస్థ జామర్లు, ఇంకొక సంస్థ తుపాకులు సమన్వయంతో పనిచేయడం వల్లే రక్షణ సాధ్యమైందన్నారు. అంతర్గత భద్రతలోనూ ఇలాంటి సమన్వయం అవసరమని చెప్పారు. ప్రైవేటు భద్రతా సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్ల అధికారులతో సంబంధాలు ఏర్పరచుకోవాలని, అగ్నిమాపక, పౌర రక్షణ విభాగాలతో కలిసి కసరత్తులు నిర్వహించాలని సూచించారు. గార్డులు అందించే సమాచారాన్ని కూడా అధికారులు తీవ్రంగా పరిగణించాలని అన్నారు.

ప్రస్తుతం సంఘర్షణలు భౌతిక ప్రపంచంతో పాటు డిజిటల్ రంగం, ప్రజల ఆలోచనా విధానాల్లోనూ జరుగుతున్నాయని ద్వివేది హెచ్చరించారు. వదంతులు, తీవ్రవాద భావజాలానికి లోనైన వ్యక్తులు, సంస్థల్లోని సమాచార భద్రతా లోపాలు కూడా ముప్పుగా మారవచ్చని పేర్కొన్నారు. శిక్షణ పొందిన, సమన్వయంతో పనిచేసే కోటి మంది భద్రతా సిబ్బంది దేశానికి వ్యూహాత్మక బలమని, గుర్తింపు, శిక్షణ లేకపోతే అదే బలహీనతగా మారుతుందని అన్నారు. అనుభవానికి గుర్తింపు.. నైపుణ్యాలకు ధ్రువీకరణ 15 ఏళ్ల అనుభవం ఉన్న భద్రతా సిబ్బందికి అగ్నిప్రమాదాలు, జనసమూహాల నియంత్రణ, దొంగతనాలు, వైద్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్న అనుభవం ఉన్నప్పటికీ, పత్రాల్లో నైపుణ్యం లేని వారిగా పేర్కొనడం అన్యాయమని ద్వివేది అన్నారు. మాజీ సైనికుల గత అనుభవానికి గుర్తింపు ఇవ్వడంతో పాటు, వారి సామర్థ్యాలకు అధికారిక ధ్రువీకరణ కల్పించడంపై సదస్సు దృష్టి పెట్టిందని వివరించారు.

గార్డింగ్ ఆఫీసర్ కార్యక్రమం ద్వారా భద్రతా సిబ్బందికి కొత్త హోదా కల్పించే ప్రయత్నాన్ని ఆయన ప్రస్తావించారు. దీనికి సెప్టెంబరులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) లభించినట్లు తనకు తెలిసిందన్నారు. శిక్షణ, అంచనా, ధ్రువీకరణ కోసం రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీతో క్యాప్సీ కుదుర్చుకున్న ఒప్పందాన్ని అభినందించారు. అయితే కొత్త హోదా కేవలం పేరుకే పరిమితం కాకుండా, ధ్రువీకరించిన నైపుణ్యం, స్పష్టమైన బాధ్యతలు, గార్డు స్థాయి నుంచి సూపర్‌వైజర్, మేనేజర్ స్థాయికి ఎదిగే అవకాశాలు ఉండాలని సూచించారు. ప్రైవేటు భద్రతా సంస్థల నియంత్రణ చట్టం (పీఎస్ఏఆర్ఏ) కింద లైసెన్సుల జారీ ప్రక్రియను మరింత సరళంగా, వేగంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

స్పేస్ రంగానికి ఏపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చడమే లక్ష్యం

విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ సదస్సు వేదికగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అంతరిక్ష రంగానికి సరికొత్త గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సదస్సులో రెండో రోజైన శుక్రవారం 'కక్ష్య నుంచి అవకాశాల దిశగా: భారతదేశ నూతన అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ' (ఖీతీశీఎ నాతీఎఱ్ఱ్ శీ నాజూజూశీతీబఅఱ్ఱఎ: xఅఎఱ్ఱు'ం చీవష నాజూఱ్ఱుఎవ జుఎశీఅశీఎఎ) అనే అంశంపై ప్రత్యేక చర్చ జరిగింది. బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ సీఈవో రోహన్ గణపతి మోడరేటర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను, భవిష్యత్ ప్రణాళికలను పంచుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ప్రధానంగా ఉండే అంతరిక్ష రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటన్న ప్రశ్నకు మంత్రి సమగ్రంగా బదులిచ్చారు. పరిశ్రమల అభివృద్ధికి వర్టికల్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్ వ్యూహాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. వర్టికల్ ఇంటిగ్రేషన్ ద్వారా స్కైరూట్ వంటి ప్రధాన స్పేస్ సంస్థలకు అవసరమైన విడిభాగాలను తయారు చేసే సరఫరాదారులను ఒకే చోటకు చేర్చుతామన్నారు. దీనివల్ల రాకెట్ వాహనాల తయారీ, అసెంబ్లింగ్, ప్రయోగాలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. ఇక హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌లో భాగంగా విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయం పెంచుతున్నామని తెలిపారు. పాఠ్యాంశాల ఆధునీకరణ, సరికొత్త పరిశోధనలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ద్వారా టెస్టింగ్, సర్టిఫికేషన్ సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఇంధన రంగంలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దేశంలో స్పేస్ సిటీల అభివృద్ధికి అనువైన ఒక సమగ్ర జాతీయ విధానం రావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అంతరిక్ష పరిశ్రమలకు వెన్నుదన్నుగా నిలిచే ఎంఎస్ఎంఈలను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. ఇటీవల తాను కలిసిన ఒక చిన్న పరిశ్రమ రాకెట్‌కు అవసరమైన అత్యాధునిక షీల్డ్‌లను తయారు చేస్తోందని, ఇలాంటి సంస్థలన్నింటినీ ఒకే ఎకోసిస్టమ్‌లోకి తీసుకువచ్చినప్పుడే నిజమైన పారిశ్రామిక విప్లవం సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి వేగం గురించి ప్రస్తావిస్తూ.. దేశంలోని చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే, ఏపీలో మాత్రం 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' నడుస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు. కేంద్రంలో భాగస్వామ్యం ఉండటం వల్ల రాష్ట్ర ప్రయోజనాలతో పాటు జాతీయ విధానాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత 'స్పీడ్' అని, యువత భవిష్యత్తు కోసం ప్రతి పనినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడమే తమ బలం అని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో వస్తున్న మార్పులను ప్రస్తావిస్తూ, చైనా మరియు పాశ్చాత్య దేశాల తరహాలో భారత్‌లోనూ ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉందని లోకేశ్ సూచించారు. ప్రైవేట్ భాగస్వామ్యం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. స్పేస్ పాలసీ 4.0, తిరుపతిలో ప్రతిపాదిత స్పేస్ సిటీ ద్వారా రాబోయే రోజుల్లో ఏపీ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం రాయితీలతో కాకుండా నాయకత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారుల కలయికతోనే బలమైన ఎకోసిస్టమ్ ఏర్పడుతుందని, ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడమే తమ బాధ్యతని మంత్రి తెలిపారు. ఈ చర్చా కార్యక్రమంలో ఇస్రో వ్యోమగామి ఎయిర్ కమోడోర్ ప్రశాంత్ బి. నాయర్,

ఏపీలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. తొలి విడత ఎన్నికల ప్రక్రియ నవంబర్ 15న నామినేషన్ల స్వీకరణతో ప్రారంభం కానుంది. అభ్యర్థులు నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించవచ్చు. దాఖలైన నామినేషన్లను నవంబర్ 18న అధికారులు పరిశీలిస్తారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అప్పీల్ చేసుకునేందుకు నవంబర్ 19, 20 తేదీల్లో అవకాశం కల్పించారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 21ని తుది గడువుగా నిర్ణయించారు. అదే రోజు సాయంత్రం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. తొలి విడత పోలింగ్‌ను నవంబర్ 26న నిర్వహిస్తారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఏవైనా కారణాలతో పోలింగ్ రద్దయిన కేంద్రాల్లో నవంబర్ 27న రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం వస్తోంది..

(మొదటి పేజీ తరువాయి)

40 శాతం కేవలం హైదరాబాద్ నగరం నుంచే వస్తుండటం తీవ్రమైన అసమతుల్యతకు నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ప్రారంభమైన 'భారత్ సమ్మిట్-2026' సదస్సులో భాగంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ - ఎకనామిక్ జస్టిస్' చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే అభివృద్ధి కేవలం రాజధాని నగరానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి వెనుకబడిన జిల్లాల్లోనూ పరిశ్రమలు భారీగా ఏర్పాటు కావాలని, అప్పుడే సమగ్ర ఆర్థిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఆదాయ వనరులు రాష్ట్రమంతటా విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాలను తొలగించి, సమతుల్య అభివృద్ధి సాధించడమే తెలంగాణ అసలైన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ భారత్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రగతి, ఆర్థిక న్యాయంపై పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

ఫీజు బకాయిలపై చంద్రబాబుపై షర్మిల ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఈ పథకం నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేదవాడి చదువుకు పండుగలా ఉండేదని గుర్తుచేశారు. నేడు చంద్రబాబు పాలనలో అదే పథకం వేల కోట్ల బకాయిలతో చదువంటేనే దండుగగా మారిపోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఈ పథకం బకాయిలు రూ.6,400 కోట్లు దాటిపోయాయని, అందులో గత మూడేళ్లలోనే రూ.6,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని షర్మిల దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని బకాయిలు క్లియర్ చేస్తామని, నేరుగా కాలేజీల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని ఆమె నిలదీశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు దక్కక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని భారీ ప్రచారాలు చేసుకుంటూ, మరోవైపు పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెంచుకుంటూ పోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సీఐఐ సదస్సు విజయవంతం..
సిబ్బందికి సీఎం చంద్రబాబు అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

మురసు తుపానులు వచ్చిన క్లిష్ట సమయాల్లోనూ ఉద్యోగులు రాత్రింబవళ్లు శ్రమించారని



గుర్తుచేశారు. ఆ వెంటనే సీఐఐ భాగస్వామ్య సదస్సును కూడా ఇంత సమర్థవంతంగా, భారీ స్థాయిలో నిర్వహించి తమ అంకితభావాన్ని చాటుకున్నారని తెలిపారు. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధులను విశేషంగా ఆకట్టుకునేలా సదస్సు ప్రాంగణాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా అధికారులు ఒక సరికొత్త బెంచ్‌మార్క్ సృష్టించారని ఆయన పేర్కొన్నారు. సదస్సు జరిగినన్ని రోజులూ విశాఖ నగరాన్ని ఎంతో స్వచ్ఛంగా, అందంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించిన పారిశుద్ధ్య కార్మికుల సేవలను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, వారికి తన అభినందనలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాల వీరాంజనేయ స్వామి, పి.నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయి ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు** సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా విశాఖలోని ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయం వద్ద గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, పంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ తదితరులు ఉప రాష్ట్రపతికి సాదరంగా వీడ్కోలు పలికారు.

పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి.

- కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కి వైయస్సార్సీపీ నేతల వినతిపత్రం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో జరగనున్న గ్రామ పంచాయతీ



ఎన్నికలను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, కక్ష సాధింపు చర్యలకు తావులేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని వైయస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పోలీసు యంత్రాంగాన్ని కోరారు. ఈ మేరకు కర్నూలులో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , ఎమ్మెల్సీ ఇసాక్ భాషా , గంగుల ప్రభాకర్ రెడ్డి , శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి , బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి సుబ్బారామి రెడ్డి.

పల్లె వెలుగు దిన పత్రికా గడివేముల మండలం మండల పరిధిలోని శ్రీ రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, నందు ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను



యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ సుబ్బారామిరెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమలోని ప్రతిభను వెలికితీసుకొని దేశ భవిష్యత్తుకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ మాట్లాడుతూ బాలలే భావి భారత పౌరులని, విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావం అలవర్చుకోవాలని తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, సీతారామ్ పాల్గొని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రధాన మంత్రి ఫసల్ బీమా


పథకాన్నిరైతులుసద్వినియోగం చేసుకోండి



దొర్నిపాడు నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలలో పంటలు సాగుచేసినరైతులు అందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని చేసుకుని బీమా డబ్బులను మీ దగ్గరలోనిమీ సేవ / కామన్ సర్వీస్ సెంటర్ల లో వారుసాగు చేసిన పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల కోరారు,ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ,మినుము పంటకుఎకరానికి48రూపాయలు,శనగ పంటకు రూ.84/-, జొన్న పంటకు రూ.60/- మరియు వరి పంటకు రూ.126/- ప్రీమియం గా నిర్ణయించడం జరిగింది. జొన్న , శనగ మరియు మినుము పంటలకు డిసెంబర్ 15 లోపు వరి పంటకు డిసెంబర్ 31 లోపు ప్రీమియం చెల్లించడానికి గడువు కలదు కనుక రైతులందరూ బీమాసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు,

పంచాయితీ ఎన్నికల్లో నాయకుల చూపు ఏకగ్రీవాల వైపు

దొర్నిపాడు డిసెంబర్ 13 పల్లె వెలుగు న్యూస్ ఈనెల 15 నుండి ప్రారంభం కానున్న పంచాయతీ



ఎన్నికల్లో అధిక శాతం అన్ని పార్టీల నాయకులు చూపు ఏకగ్రీ వాల వైపుఉంది,గ్రామాల ఆధిపత్యాల కొరకు గ్రామ అభివృద్ధిని మరుస్తుండడంతో అభివృద్ధి కుంటుపడి అస్తవ్యస్తంగా గ్రామాలుఉన్నాయని గ్రహించి నాయకులు,పంతాలు,పట్టింపుల కు పోకుండాఒక అడుగు ముందుకేసి ఏకగ్రీవాలవైపు మొగ్గు చూపుతున్నారు ఏకగ్రీవాలు చేసుకుంటే పంచాయతీ నిధులతో పాటు ప్రభుత్వము జనాభాను బట్టి ఒక్కొక్క గ్రామపంచాయతీకి 15 లక్షల నుండి 50 లక్షల వరకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుంది, ఈ నిధులతో అన్ని విధాల గ్రామాలు అభివృద్ధికి నోచుకుంటాయని నాయకులు భావిస్తున్నారు, దొర్నిపాడు మండలంలో11గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఐదు ఆరు గ్రామపంచాయతీలలో ఉన్న అన్ని పార్టీల నాయకులు ఏకగ్రీవలవైపుమొగ్గుచూపుతున్నట్లు సమాచారం ఏకగ్రీవాలు అయ్యేగ్రామాలు,రామచంద్రాపురం,అమ్మిరెడ్డినగర్,అర్జున్నాపురం, క్రిష్టిపాడు,కొత్తపల్లి,గోవిం దిన్నే గ్రామాలప్రజలు అనుకుంటున్నట్లు సమాచారం ఏకగ్రీవాలు అయితే అభివృద్ధితో పాటు గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని నాయకులు ప్రజలు అభిప్రాయాలువ్యక్తం చేస్తున్నారు

పీజీ స్పాట్ అడ్మిషన్ల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

☛ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు వెంటనే స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలి.

☛డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ కిరణ్ డిమాండ్.

ఆదోని (పల్లె వెలుగు): రాయలసీమ విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సులకు సంబంధించి ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు వెంటనే స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ కిరణ్ డిమాండ్ చేశారు. పీజీ స్పాట్ అడ్మిషన్లను రద్దు చేయాలనే నిర్ణయాన్ని అధికారులు వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. డీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. రాయలసీమ విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సులకు సంబంధించి అనేక సీట్లు ఖాళీగా ఉన్నప్పటికీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించకపోవడం వల్ల ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలే ఉన్నత విద్యకు ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో స్పాట్ అడ్మిషన్లను రద్దు చేయడం వల్ల ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అందరికీ



ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న అన్ని పీజీ సీట్లను భర్తీ చేసే విధంగా అధికారులు తక్షణమే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్పాట్ అడ్మిషన్ల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. అందుబాటులో ఉండేలా ప్రభుత్వం, విశ్వవిద్యాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని డి ఎస్ ఎఫ్ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ నాయకులు మురళి, ప్రతాప్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల అకాడమీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల అకాడమీ పాఠశాలలో వేడుకలను అత్యంత వైభవంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించే లక్ష్యంతో పలు సాంస్కృతిక, సృజనాత్మక, క్రీడా పోటీలను నిర్వహించారు.

ఈ వేడుకల్లో భాగంగా నవనంది రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్లో సైక్లింగ్ పోటీలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ఎనిమిదవ తరగతికి చెందిన జునైద్ ప్రథమ స్థానంలో నిలిచి సైకిల్‌ను బహుమతిగా గెలుచుకున్నాడు. ఏడవ తరగతికి చెందిన సఫియా ద్వితీయ స్థానాన్ని సాధించింది. విజేతలకు నవనంది రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ విక్రమ్ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు 30 శాతం రాయితీతో కూడిన 150 కూపన్లను అందించడం జరిగింది.

అదేవిధంగా బాల అకాడమీలో విద్యనభ్యసించి, పవర్ లిఫ్టింగ్ క్రీడలో జాతీయ స్థాయికి ఎదిగి ఎన్నో బంగారు పతకాలను సాధిస్తున్న పూర్వ విద్యార్థిని కుమారి పల్లవిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థి దశలోనే తన ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణమని, ఆమె సాధించిన విజయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

ఇదే సందర్భంగా విద్యారంగంలో విశేషమైన సేవలు అందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బాల అకాడమీ కరస్పాండెంట్ మాధవి లత కి ప్రగతి రత్న, కీర్తి రత్న అవార్డులు లభించడం పాఠశాలకు ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసింది. మరోవైపు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశంతో ఎస్బిఐ లైఫ్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రవి కిండర్ గార్డెన్ కరస్పాండెంట్ సర్ సుబ్రహ్మణ్యం గారు పాల్గొని పాఠశాల అభివృద్ధికి విశేషమైన కృషిచేసి ప్రగతిరత్న మరియు కీర్తిరత్న అవార్డులను అందుకున్న బాల అకాడమీ కరస్పాండెంట్ మేడం మాధవి లత గారిని ఘనంగా సత్కరించడం జరిగింది. విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని వారు కన్న కలలు నిజం చేసుకునే ప్రయత్నంలో కృషిని కొనసాగించాలని విద్యార్థులందరికీ చక్కటి సందేశాన్ని అందించారు.

రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభా పురస్కారం...

ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు.

రుద్రవరం. పల్లె వెలుగు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నెట్ జీరో క్లీన్ అప్



డ్రైవ్ లో డ్రైవ్ లో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ ఉ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన విద్యాసంస్థల్లో ఒకటిగా ఎంపికైంది.

ప్రభుత్వం మరియు హార్ట్ ఫుల్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయి నామినేషన్ల ఆధారంగా ఉత్తమ పనితీరు కనబరిచిన మూడు సంస్థలను ఎంపిక చేయగా, వాటిలో నంద్యాల జిల్లాకు చెందిన స్థానం సంపాదించడం ఎంతో గర్వకారణం. పాఠశాలలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, వ్యర్థాల నిర్వహణ, పచ్చదనం, నీటి సంరక్షణ మరియు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు ఈ గుర్తింపునకు దోహదపడ్డాయి.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ విజయం ఒక్కరి కృషి వల్ల సాధ్యమైనది కాదని, ప్రతి ఒక్కరి సహకారం, సమిష్టి కృషి మరియు ప్రోత్సాహం వల్ల సాధ్యమైందని తెలిపారు.

ఈ విజయానికి విశేషంగా కృషి చేసిన మా ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, అలాగే నిరంతరం మార్గదర్శనం చేసిన రాష్ట్ర కార్యాలయ అధికారులు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న, నెట్ జీరో అధికారులు కి,గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, అభిమానులు, మీడియా మిత్రులు మరియు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు పాఠశాల కుటుంబానికి మరింత బాధ్యతను, స్ఫూర్తిని అందించిందని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలను చేపట్టి పాఠశాలను ఆదర్శవంతమైన నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌గా తీర్చిదిద్దుతామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

మన పాఠశాల -- మన బాధ్యత!

పరిశుభ్రమైన ప్రాంగణం -- పచ్చని పర్యావరణం -- ఆరోగ్యకరమైన భవిష్యత్తు!



రాయలసీమను జీరో చేసి హీరోలవుతారా?

సంస్థలు తరలిపోతున్నా మౌనమా? దూషణలు ఆపండి.. రాయలసీమ కోసం గళమెత్తండి -- బొజ్జ దశరథ రామిరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాయలసీమకు దక్కాల్సిన పరిపాలనా ప్రాధాన్యతను, కార్యాలయాలను, జాతీయ స్థాయి సంస్థలను సాధించడంలో పాలకులు విఫలమవడమే కాకుండా ఇప్పటికే ఏర్పాటైన సంస్థలను కూడా ఒక్కొక్కటిగా తరలిస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా రాయలసీమ రాజకీయ నాయకులు మౌనంగా ఉండటం దురదృష్టకరమన్నారు.

శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..

నాయకులు వ్యక్తిగత దూషణలు, ఆధిపత్య పోరాటాలతో కాలం గడుపుతూ ప్రాంత భవిష్యత్తును విస్మరిస్తున్నారని విమర్శించారు.

కర్నూలు మానవ హక్కుల కమిషన్‌ను 'వారానికో ఊరు' చేస్తారా?

కర్నూలులోని మానవ హక్కుల కమిషన్ కార్యాలయానికి విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు ప్రజలు రావడం దూరమవుతుందనే కారణంతో వారానికో ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

"మీ ఊరి నుంచి మా ఊరు ఎంత దూరమో.. మా ఊరి నుంచి మీ ఊరూ అంతే దూరం" అన్న ఈ సాధారణ సత్యం ప్రభుత్వానికి తెలియదా? ఇదే సూత్రం రాయలసీమకు ఎందుకు వర్తించదు? అని నిలదీశారు. హైకోర్టు, సచివాలయం, శాసనసభ, కీలక కార్యాలయాలన్నీ సీమ ప్రజలకు దూరమేనని గుర్తుచేశారు.

శాసనసభ సమావేశాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో జరగాలి, బడ్జెట్ సమావేశాలు రాయలసీమలో నిర్వహించాలనీ,

సచివాలయ శాఖల కార్యాలయాలు రొటేషన్ పద్ధతిలో కర్నూలులో పనిచేయాలి, అనుబంధ కార్యాలయాలు సీమలో ఏర్పాటు కావాలి.

ప్రకటించిన హైకోర్టును ఇక ఆలస్యం చేయకుండా కర్నూలులో తక్షణమే ఏర్పాటు చేయాలి, రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్‌గా ప్రకటించి, అక్కడి ప్రభుత్వ ఉద్యోగాల్లో సీమ యువతకు సమాన అవకాశాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

సీమకు దక్కాల్సినవి ఎక్కడికి పోతున్నాయి?

అనంతపురంలో ఏఐఐఎంఎస్ ప్రతిపాదనను పక్కనపెట్టి మంగళగిరిలో ఏర్పాటు,

కడప స్టీల్ ప్లాంట్: ఎస్ ఏ ఐ ఎల్ ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి హామీలతోనే కాలయాపన,

కె ఆర్ ఎం బి కార్యాలయం: కర్నూలులో ఏర్పాటు కావాల్సింది, విజయవాడకు తరలించే యత్నం,

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు: కడప నుంచి ప్రధాన కార్యాలయం అమరావతికి తరలింపు,

న్యాయ విశ్వవిద్యాలయం: కర్నూలులో శంకుస్థాపన చేసి, అమరావతికి తరలింపు,

జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ: విభజన చట్టం ప్రకారం సీమకు దక్కాల్సిన సంస్థ కోసం కేంద్రం ఇచ్చిన రూ.135 కోట్లను, గుంటూరు జిల్లా లాంలోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి మళ్లించారనీ ఈ నిర్ణయాల వెనుక కారణాలను ప్రభుత్వం ప్రజలకు వివరించాలని, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

వనరులు కావాలి... అభివృద్ధి మాత్రం వద్దా?

"రాయలసీమ కేవలం ముడిసరుకు ఇచ్చే ప్రాంతమా?" "రాయలసీమకు ప్రభుత్వ కార్యాలయాలు వద్దు, జాతీయ సంస్థలు వద్దు, సాగునీటి ప్రాజెక్టులు వద్దు, ఉన్న ప్రాజెక్టులకు మరమ్మతులు కూడా వద్దు, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి వద్దు... కానీ ఇక్కడి సహజ వనరులు మాత్రం ఇతర ప్రాంతాల అభివృద్ధికి ముడిసరుకుగా కావాలా? నీళ్లు కావాలి! ఎర్రచందనం కావాలి! సౌరశక్తి, పవనశక్తి, ఖనిజ సంపద కావాలి! మరి ఈ వనరులు అందిస్తున్న ప్రాంతానికి అభివృద్ధి ఎందుకు దక్కకూడదు? సీమను సమాన హక్కులున్న భాగస్వామిగా గుర్తించరా?" అని సూటిగా ప్రశ్నించారు. తమకు ప్రత్యేక హక్కులు అక్కర్లేదని, ఇతర ప్రాంతాలకు కల్పిస్తున్న అవకాశాలనే సీమకూ కల్పించాలని కోరారు.

రాయలసీమ నాయకులకు సూటి ప్రశ్న

"మీ ఆధిపత్యమే ముఖ్యమా? సీమ భవిష్యత్తు ముఖ్యం కాదా?" ఈ పరిణామాలన్నింటికంట

బాధాకరమైనది సీమ నాయకుల వైఖరేనని ఆయన అన్నారు. "రాయలసీమ సమాజాన్ని జీరో చేసి మీరు హీరోలు అవుతారా? ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై గొంతెత్తకుండా, ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలతో రాజకీయ మైలేజీ పొందాలనుకోవడం సమంజసమా? కార్యాలయాలు తరలిపోతున్నా, సంస్థలు దక్కకపోయినా, ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నా, పరిశ్రమలు రాకపోయినా మీకు పట్టదా?" అని నిలదీశారు. అన్ని పార్టీల నాయకులు వ్యక్తిగత విమర్శలు మాని, ఉమ్మడి కార్యాచరణతో సమష్టిగా పోరాడాలని హితవు పలికారు. లేనిపక్షంలో సీమ ప్రజల హక్కులను విస్మరించే నాయకులకు తగిన రాజకీయ గుణపాఠం చెప్పే స్థాయికి రాయలసీమ సమాజం ఎదగాలని బొజ్జా పిలుపునిచ్చారు.



కడమలకాల్వ లో అగ్నిప్రమాదం

ఐదు లక్షల ఆస్తి నష్టం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 13: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలో శుక్రవారం వారం జరిగిన ఓ అగ్నిప్రమాదంలో ఓ పేదవాడి గుడిసె కాలి పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. విద్యుత్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన మద్దిగారి మహేంద్ర కుమార్ అనే వ్యక్తికి సంబంధించిన గుడిసె కాలిపోయింది. గుడిసెలో దాచుకున్న బంగారం నగదు తో పాటు ఇంట్లో ఉన్న వస్తువులన్నీ మంటల్లో మాడిపోయాయి. రెప్పపాటు కాలంలోనే మంటలు వ్యాపించి గుడిసె పూర్తిగా బూడిద అయిపోయింది. ఇంట్లో దాచుకున్న 60 వేల నగదు తో పాటు తులం బంగారం వంట సామాగ్రి దుస్తులు అన్ని పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదం కారణంగా మహేంద్ర కుమార్ కుటుంబానికి 5 లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ సంఘటన తో సమాచారం అందుకున్న నంద్యాల అగ్నిమాపకదళ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఇంట్లో సామానంత పూర్తిగా కాలిపోవడంతో మహేంద్ర కుమార్ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించడం స్థానికులను కలచివేసింది. బాధితుని కుటుంబాన్ని వెంటనే ఆదుకొని ప్రభుత్వ అధికారులు, నష్టపరిహారం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఆ పేద కుటుంబం విజ్ఞప్తి చేస్తూ ఉంది.





తాగునీటి మోటార్ల కేబుల్స్ దొంగిలిస్తే కఠిన చర్యలు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే మోటార్లకు సంబంధించిన విద్యుత్ కేబుల్స్‌ను కొందరు దుండగులు కట్ చేసి దొంగిలిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. తాగునీటి సరఫరాకు వినియోగించే మోటార్ల కేబుల్స్‌ను దొంగిలించడం వల్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే ఇటువంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే కేబుల్స్ దొంగతనాలకు సంబంధించి ఉల్లిందకొండ, 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు చేశామని తెలిపారు. ముఖ్యంగా గుజిరి వ్యాపారులు దొంగిలించిన కేబుల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఎవరైనా దొంగిలించిన కేబుల్స్‌ను కొనుగోలు చేసినట్లు గుర్తిస్తే, సంబంధిత వ్యక్తుల వ్యాపారాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అనుమానాస్పదంగా ఎవరైనా కేబుల్స్ విక్రయించేందుకు వస్తే వెంటనే నగరపాలక సంస్థ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ కోరారు.

మిల్టన్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

ఆటపాటలతో సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో భారత తొలి ప్రధానమంత్రి



పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు అనే సందేశంతో నిర్వహించిన ఈ వేడుకలతో పాఠశాల ప్రాంగణం చిన్నారుల సందడి, ఆటపాటలు, ఉత్సాహభరితమైన కార్యక్రమాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ మెమోరియల్ స్కూల్ హెడ్‌మాస్టర్ ఫయాజ్ హాజరై వేడుకలకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదని, ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యతను గుర్తుచేసే ప్రత్యేకమైన రోజని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ హెచ్. రమేష్ బాబు మాట్లాడుతూ పిల్లలే సమాజానికి నిజమైన సంపద అని అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానంతోపాటు మానవతా విలువలు, సేవాభావం, క్రమశిక్షణను విద్యార్థులు అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల సీఈఓ బి. వెంకటేశులు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో బాల్యం ఎంతో విలువైన దశ అని అన్నారు. ఈ దశలో అలవర్చుకునే మంచి అలవాట్లు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదగడానికి పునాదులవుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ బి. నాగరాజ్ మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలంటే ఎంతో ప్రేమ చూపేవారని, అందుకే చిన్నారులు ఆయనను ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలిచేవారని తెలిపారు. పిల్లలపై నెహ్రూకు ఉన్న ప్రేమ, వారి భవిష్యత్తుపై ఆయనకు ఉన్న ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. విద్యార్థులు భయాన్ని విడిచిపెట్టి ధైర్యంగా ముందుకు రావాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం పలు రకాల ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొని వారిని మరింత ఉత్సాహపరిచారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. విద్యార్థుల్లో స్నేహభావం, జట్టుగా పనిచేసే మనస్తత్వం, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. చదువుతోపాటు ఆటపాటలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు నింపిన మిల్టన్ స్కూల్ బాలల దినోత్సవ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సుశీల, జయసింహ, లావణ్య, విజయలక్ష్మితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. బాలల ఆనందమే పాఠశాల విజయానికి నిజమైన కొలమానం అనే సందేశంతో వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి.

బండి ఆత్మకూరులో గ్రంథాలయ వారోత్సవాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 13: బండి ఆత్మకూరు లోని గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎం రవిరాజు శుక్రవారం సాయంత్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం 15వ తేదీన పుస్తక ప్రదర్శన 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకొనుట, 17 ,18 తేదీలలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించ బడడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 19వ తేదీన జాతీయ మహిళా దినోత్సవం మరియు 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయబడును జరుగుతుందని తెలిపారు. ప్రజలు చదువుకోవడానికి పుస్తకాలు పత్రికలు ఇతర సమాచార వనరులను భద్రపరిచే ప్రదేశంగా ఏర్పాటు అయిన విధానాన్ని ఇంగ్లీషులో లైబ్రరీ అని తెలుగులో పుస్తకం అని అంటారని పేర్కొన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవడానికి విజ్ఞానాన్ని పెంచుకోవడానికి గ్రంథాలయాలు ఎంతో సహాయపడతాయని అన్నారు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ముఖ్యంగా విద్యార్థులలో పుస్తక పఠన అలవాట్లను పెంపొందించడం దీని ఉద్దేశం అని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు అందరూ పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి రవిరాజు విజ్ఞప్తి చేశారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 . (పల్లె వెలుగు):నంద్యాల మండల పరిధిలోని అయ్యలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా



కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణ కుమారి ముఖ్యఅతిథిగా హాజరై బాలల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పిల్లలకు ఏర్పాటు చేసిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అలాగే ప్రథమ చికిత్స సిపిఆర్ పై డాక్టర్ అరుణకుమారి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ రెడ్ క్రాస్ స్కూల్ కోఆర్డినేటర్ హుస్సేన్ రెడ్డి రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్లా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక స్పృహ పెంపొందించేలా ప్రతి పాఠశాలలోనూ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని ప్రతి పాఠశాలలో కూడా జూనియర్ రెడ్ క్రాస్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలమ్మ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులను శ్రీకాకుళంలో జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణ కార్యక్రమాలకు ఎంపిక చేసి పంపినందుకు నంద్యాల రెడ్ క్రాస్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లాలో అన్ని పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

సోలార్ బిగింపులు వేగవంతం చేయాలి.

-గడువులోగా లక్ష్యం పూర్తి చేయాలి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం



కింద జిల్లాలో సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల బిగింపులను డిసెంబరు 2026 నెలాఖరులోగా వంద శాతం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్, ఇతర వినియోగదారులకు క్యాపెక్స్ విధానంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. రోజువారీ బిగింపుల సంఖ్య పెంచాలని, పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సాంకేతిక సమస్యలు, సామగ్రి కొరత లేకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు.

సంజీవనితో సమగ్ర వైద్యం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను సంజీవని కార్యక్రమం ద్వారా ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా వైద్యాధికారులను ఆదేశించారు. శు



క్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంజీవని కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలు, ఆన్‌లైన్ రికార్డులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సంజీవని ద్వారా గర్భిణులు, చిన్నారులు, వృద్ధుల సంరక్షణతో పాటు కంటి, దంత, మానసిక ఆరోగ్యం, అసంక్రమిత వ్యాధుల గుర్తింపు తదితర 12 రకాల ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. జిల్లాలోని 75 పీహెచ్‌సీలు, 19 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 11 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏరియా ఆసుపత్రులు, జీజీహెచ్‌లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమ పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంజీవని సేవల సమాచారం కోసం 155337 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ ఇన్‌ఛార్జి డాక్టర్ శారదాబాయి, డీసీహెచ్ఎస్ డాక్టర్ లలిత, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు

వివాహ వేడుకకు హాజరు అయి వధూవరులను ఆశీర్వదించిన బీసీ ఇందిరా రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 13,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణంలోని బీసీ గుర్రెడ్డి కాలనీకి చెందిన శ్రీమతి గొల్ల పార్వతి మరియు నారాయణస్వామి దంపతుల ఆహ్వానం మేరకు స్థానిక బనగానపల్లె పట్టణంలోని జి ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ ఇందిరా రెడ్డి

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

--- ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాజ్ విహార్ కూడలిలో స్పెషల్ డ్రైవ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో ట్రాఫిక్



క్రమబద్ధీకరణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా శుక్రవారం రాజ్ విహార్ కూడలి వద్ద ఆటో డ్రైవర్లకు ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) మరియు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.
జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు ఎస్డీపీఓ (డీఎస్పీ) రవీంద్ర పర్యవేక్షణలో ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కూడలి గుండా వెళ్తున్న ఆటోలను ఆపి వాహన పత్రాలను తనిఖీ చేశారు.
డ్రైవర్లకు ట్రాఫిక్ సీఐ సూచనలు:
పత్రాలు తప్పనిసరి: ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా వ్యాలిడిటీ ఉన్న డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను తమ వద్ద ఉంచుకోవాలి.
యూనిఫాం నిబంధన: విధి నిర్వహణలో ఉన్నప్పుడు డ్రైవర్లు కచ్చితంగా ఖాకీ యూనిఫాం ధరించాలి.
ప్రయాణికుల భద్రత: పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మితిమీరిన వేగంతో ప్రయాణించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ట్రాఫిక్ క్రమశిక్షణ: ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు మరియు దించేటప్పుడు రోడ్డుకు అడ్డంగా కాకుండా పక్కకు ఆపి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న 51వ వార్డు కౌన్సిలర్ తాటికొండ విజయ దంపతులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక 51వ వార్డు నందమూరి నగర్





నందు గల ప్రాథమిక ఉర్దూ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం 14వ తేదీ రెండవ శనివారం సెలవు దినం కావడం వలన ఒకరోజు ముందుగా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమునకు వార్డు కౌన్సిలర్ తాటికొండ విజయ, తాటికొండ మహేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత మొట్టమొదటిసారిగా బాలల దినోత్సవం సందర్భంగా నందమూరి నగర్ లోని ప్రాథమిక ఉర్దూ ఉన్నత పాఠశాల నందు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాలల దినోత్సవం జరపడం ఆయనకు పిల్లలపై ఎక్కువ ప్రేమ అభిమానం మక్కువ వలన ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు.
అదేవిధంగా బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కౌన్సిలర్ విజయ దంపతుల చేతుల మీదుగా వారికి బహుమానాలు అందజేయడం జరిగిందని వారు అన్నారు. మొట్టమొదటిసారి ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు విచ్చేసిన కౌన్సిలర్ విజయ దంపతులకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జూనీ భాష, ఖలీలుల్లా, శమీమ్
భేగం, రేష్మ ఖాతున్,మస్తాన్ వలి, శభాన,హనీఫ్, హలీమున్నీసా,అమీన అంజూమ్ తదితర పాఠశాల సిబ్బంది మరియు పాఠశాల కమిటీ చైర్మన్ అమీర్ భాష,మాజీ కమిటీ చైర్మన్ పర్వీన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రూ.కోటితో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి.

-రోగులు, ప్రజల సౌకర్యార్థం నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం.
-ఆసుపత్రిలో మరిన్ని ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తాం.
-ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని ప్రభుత్వ ఏరియా



ఆసుపత్రి అభివృద్ధికి సుమారు రూ.కోటి వ్యయంతో మౌలిక వసతులు కల్పించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి తెలిపారు. గురువారం ఆసుపత్రి ఆవరణలో అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించడంతో పాటు నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రతిరోజూ సుమారు వెయ్యి మంది వరకు ఓపీ రోగులు వస్తుండగా, 128 నుంచి 150 మంది వరకు ఇన్‌పేషెంట్లుగా చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపరచడం ఎంతో అవసరమన్నారు.
వర్షాకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం
ఆసుపత్రి పరిసరాల్లో గతంలో వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు నిలిచి రోగులు, వారి సహాయకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అనుమతితో సుమారు రూ.కోటి వ్యయంతో ఆసుపత్రి పరిసరాలను చదును చేయడం, సిమెంట్ రోడ్లు, సిమెంట్ ఫ్లోరింగ్, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను చేపట్టి గత మూడు నెలల్లో పూర్తి చేసినట్లు వెల్లడించారు.
ప్రస్తుతం ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా, రోగులు, వారి సహాయకులకు అనుకూలంగా మారాయని పేర్కొన్నారు.
ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు
ప్రతిరోజూ వేలాది మంది రోగులు, వారి బంధువులు ఆసుపత్రికి వస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజలు బయట రూ.15 నుంచి రూ.20 వరకు ఖర్చు చేసి మంచినీటి బాటిళ్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి లేకుండా ఆసుపత్రిలోనే స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. స్వయంగా ఆర్వో నీటిని తాగి పరిశీలించినట్లు తెలిపారు.
ఆసుపత్రిలో మరిన్ని ఆధునిక సదుపాయాలు
ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ భారీ సంఖ్యలో రోగులు వస్తున్నందున మరిన్ని ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన ప్రతిపాదనలపై ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలోని ఇతర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.
ప్రభుత్వ ఆధీనంలోనే ఆదోని మెడికల్ కాలేజీ
ఆదోని మెడికల్ కాలేజీని పీపీపీ విధానంలో కాకుండా పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ఏర్పాటు చేయాలన్నది ప్రజలు, ప్రజా సంఘాల ఆకాంక్ష అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రజల విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించిందని, కొంత ఆలస్యమైనా మెడికల్ కాలేజీని ప్రభుత్వ ఆధీనంలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.
మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి అనుమతితో అవసరమైన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఆదోని ప్రాంతం చుట్టుపక్కల ప్రజలకు ప్రధాన వైద్య కేంద్రంగా ఉన్నందున ఇక్కడ ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తే వేలాది మంది పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.
పేద ప్రజలకు మెరుగైన వైద్యం, మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని, ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి స్పష్టం చేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేసిన,,,,,,


ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 13 టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని



ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ యందు భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు చిల్డ్రన్స్ డే (జాతీయ బాలల దినోత్సవం) సందర్భంగా పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ సభ్యులు, రాష్ట్ర సోమనాథ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ పాఠశాలల్లో 8,9ఉ 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించి కాంపిటీషన్ పోటీల్లో గెలుపొందిన మచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ (విజయ్ ఉ లిఖిత సాయి) మొదటి బహుమతి 5000 రూపాయల నగదు ప్రశంసా పత్రం, మరియు జిల్లా పరిషత్ హైస్కూల్ వివర్స్ కాలనీ (తిరుమల సాయి ఉ పార్థివ్) రెండవ బహుమతి 3000 రూపాయల నగదు, ప్రశంసా పత్రం, జిల్లా పరిషత్ హైస్కూల్ మీనగర్ (భవాని ప్రసాద్ ఉ శివశంకర్) మూడవ బహుమతి 2000 రూపాయల నగదు, ప్రశంసా పత్రం మరియు కస్తూరి స్కూల్ (ఇస్లాం భాష ఉ వంశీ కృష్ణ) నాలుగవ బహుమతి 1000 లను గెలుపొందిన వారికి ప్రధానం చేసి ఈ సందర్భంగా ఎమ్మిగనూరు చేనేత రాష్ట్ర టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థిని విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేటి బాలలే రేపటి భారత నిర్మాతలు అని
పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులు... వారి చిరునవ్వే సమాజానికి నిజమైన ఆనందం అని పేర్కొన్నారు.
ప్రతి చిన్నారి చిరునవ్వులోనే... రేపటి భారతదేశపు వెలుగులు దాగి ఉన్నాయని పిల్లలందరూ వారి వారి తల్లిదండులు, ఉపాధ్యాయుల మాటలు విని చక్కగా చదువుకొని ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు

నేటి నుంచి 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

లగడివేముల పల్లె వెలుగు దినపత్రిక స్థానిక గ్రంథాలయంలో ఈనెల 14వ



తేదీ నుండి 20వ తేదీ వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి వి. వెంకటేశ్వర్ రెడ్డి గారు శుక్రవారం తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 14-11-2026 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు--- బాలల దినోత్సవం 15-11-2026 పుస్తక ప్రదర్శన 16-11-2026 గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం 17-11-2026 ఆటల పోటీలు 18-11-2026 పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుంది 19-11-2026 భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు 20-11-2026 గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు-- వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కావున గ్రంథాలయ పాఠకులు, మండల ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గడివేముల మోడల్ స్కూల్ విద్యార్థి వెండి పతకంతో విజేతగా నిలిచిన విద్యార్థికి సన్మానం..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక స్థానిక గడివేముల మోడల్ స్కూల్



విద్యార్థి . హారిక (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అండర్---19 రాష్ట్రస్థాయి బాలికల విభాగంలో 64--69 కిలోల బరువు విభాగంలో ప్రతిభ కనబరిచి, వెండి పతకాన్ని (సిల్వర్ మెడల్) సాధించి. మంచి ప్రతిభ కనబరిచిన హారికను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వి సుమంత్ గారిని ఎంఈఓ సుబ్బరామిరెడ్డి సారు అభినందించారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ శైలజ మేడం ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము. పాఠశాల సిబ్బంది తెలియజేశారు.

నర్సింగ్ అధికారుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి.. బకాయిలు చెల్లించాలి

యానాం/పుదుచ్చేరి, నవంబర్ 13 పల్లె వెలుగు ఈ



పుదుచ్చేరి ప్రభుత్వ నర్సింగ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నర్సింగ్ అధికారుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ యానాం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద శుక్రవారం ఉదయం గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పిజిఎన్ఓ అధ్యక్షురాలు ఎస్ఎన్ఓ సౌనిలా, ఎస్ఎన్ఓ సరస్వతి, కార్యవర్గ సభ్యురాలు షేక్ మెహబున్నిసా బేగం తదితర నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను పుదుచ్చేరి ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని వారు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న నర్సింగ్ అధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఎస్ఐయూ నిబంధనల ప్రకారం అదనపు నర్సింగ్ పోస్టులను సృష్టించాలని వారు కోరారు. కేడర్ పునర్వ్యవస్థీకరణ చేపట్టడంతో పాటు, నర్సింగ్ అలవెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని, ఎంఏసిపి ప్రయోజనాలను ఎలాంటి ఆలస్యం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ జాబితాను వెంటనే ప్రచురించాలని, సీనియర్ మరియు జూనియర్ ఉద్యోగుల మధ్య ఉన్న వేతన వ్యత్యాసాన్ని సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. నర్సింగ్ అధికారులు ఎదుర్కొంటున్న ఈ దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా, సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఈ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని విన్నవించారు

ప్రజలకు మెరుగైన డిజిటల్ వైద్యమే లక్ష్యం : కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం, నవంబర్ 13 పల్లె వెలుగు డాక్టర్ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



ప్రాజెక్ట్ సంజీవని అమలుపై జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, టాటా ఎండీ ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఒకే డిజిటల్ వేదిక అయిన హెల్త్ఎక్స్ ప్లాట్ఫామ్తో అనుసంధానిస్తామని కలెక్టర్ తెలిపారు. రోగుల వైద్య చరిత్రను ఆభా ఐడీకి అనుసంధానించి డిజిటల్ రూపంలో భద్రపరుస్తామన్నారు. దీనివల్ల పదేపదే వైద్య పరీక్షలు చేయించుకునే అవసరం తప్పుతుందన్నారు. టోల్ఫ్రీ నంబర్లు 104, 15537 ద్వారా ముందస్తు అపాయింట్మెంట్ పొందవచ్చని, ఆసుపత్రుల్లో సంజీవని మిత్రలు రోగులకు సాయం చేస్తారని వివరించారు. మారుమూల ప్రాంతాల బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రజలకు ప్రజలకు వి-పాడ్ సాంకేతికతతో వర్చువల్ నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించే విధానంలో స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణుల ఆరోగ్యంపై నర్స్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ప్రాజెక్ట్ సంజీవని విజయవంతం కోసం సుమారు 200 మందికి పైగా వైద్య సిబ్బందికి ఇంజినీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ల ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. ప్రాజెక్ట్ అమలులో సమన్వయం కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆసుపత్రుల్లో విద్యుత్, ఇంటర్నెట్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అమలాపురం ఆర్డీవో కే. సరళావతి, జిల్లా వైద్యశాఖ అధికారి ఎం. దుర్గారావు దొర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. కార్తీక్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కే. శంకర్రావు, జిల్లా విద్యాశాఖ అధికారి మహబూబ్ బాషా, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ చక్రవర్తి, డిస్ట్రిక్ట్ లీడ్ టాటా ఎండీ స్పెషలిస్ట్ ఎమ్మెస్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు

కస్టా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

బనగానపల్లె , నవంబర్ 13, పల్లెవెలుగు పట్టణంలోని కస్టా పాఠశాలలో



ప్రధానోపాధ్యాయుడు సుంకన్న ఆధ్వర్యంలో ముందస్తుగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు సుంకన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు సుంకన్న మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ అని పిల్లలంటే ఆయనకు ఎంతో ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు అని దేశ పురోగతికి ఎంతగానో పాటుపడిన వ్యక్తి నెహ్రూ అన్నారు. యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ దేశంలోని పిల్లలంతా తమ సొంత కుటుంబ సభ్యుల భావించి పిల్లలను ఎంతగా ప్రేమించేటువంటి వ్యక్తి నెహ్రూ అని, అందుకే పిల్లలు నెహ్రూ ని చాచానే పిలిచేవారన్నారు. పిల్లల చదువు, ఆరోగ్యం, విద్య మొదలైనటువంటి వాటి కొరకు నెహ్రూ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ అబ్దుల్ కలీం, జక్కుల విజయ, నీలి మహేశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై కమిషనర్ తనిఖీ.

కంపోస్ట్ ప్లాంట్, 80 అడుగుల రోడ్డు పరిశీలన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి



నాణ్యతపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న పొన్నాపురంలోని కంపోస్ట్ ప్లాంట్తో పాటు 80 అడుగుల రోడ్డును తనిఖీ చేశారు. కంపోస్ట్ ప్లాంట్ నిర్వహణ, పారిశుద్ధ్య పనుల పురోగతిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.
అనంతరం మున్సిపల్ సరఫరా చేస్తున్న తాగునీటి నమూనాలను వివిధ పరికరాల సహాయంతో పరీక్షించి నాణ్యతను పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్వైజర్లు మురళీధర్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపికైన ఎంపీటీసీలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత



దొర్నిపాడు నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో ఈనెల 5వ తేదీ జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్అధికారినాగరాజుఎంపీడీవోసావిత్రిలచేతులమీదుగా
ధ్రువీకరణపత్రాలనుఅందజేసినట్లు వారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధృవీకరణ పత్రాలు పొందిన ప్రతి ఎంపీటీసీ ఈనెల 19 జరిగే అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నికలకు తప్పనిసరిగా హాజరు కావాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, టిడిపి నాయకులు కొత్తపల్లి సురేంద్ర, ప్రసాద్ రెడ్డి మహేష్ రెడ్డి, సిద్ధిసత్యం, పాదం శీను టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పెద్దపులి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు



మహానంది, పల్లె వెలుగు నల్లమల అడవిలో పులుల ఘర్షణలో టి.90 మగ పెద్దపులి గాయపడినట్లు ట్రాక్ కెమెరాల్లో కనిపించడంతో పట్టుకుని , గాయాలకు చికిత్స చేయడానికి అటవీ ,వైద్య అధికారుల బృందాలు ఆడివంతా జల్లెడ పడుతున్నారని విశ్వనీయ సమాచారం.పులి చిక్కగానే గాయం త్రీవతను బట్టి చికిత్స చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. .15 రోజుల క్రితం పెద్దపులి మెడ చుట్టూ గాయాలనట్లు కెమెరాల్లో అధికారులు గుర్తించారు. పులుల మధ్య జరిగిన ఘర్షణలో ఈ పెద్దపులి గాయపడినట్లు అధికారులు గుర్తించారు. దీనితో నంద్యాల , చలమ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాలలో ట్రాక్ కెమెరాల్లోని కదలికల ఆధారంగా అధికారులు జల్లెడ పడుతున్నారు. పెద్దపులి కనపడగానే మత్తు ఇంజక్షన్లు ఇచ్చి , గాయానికి చికిత్స చేయడానికి వైద్య బృందాలు గాలిస్తున్నాయి.ఈ పులికి ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా కాపాడటానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.

బాలికల వసతి గృహ విద్యార్థినులకు దోమతెరల పంపిణీ

బనగానపల్లె, నవంబర్ 13,పల్లెవెలుగు బనగానపల్లె మండలంలోని ఏపీ మోడల్ స్కూల్



మరియు జూనియర్ కళాశాలలోని బాలికల వసతి గృహ విద్యార్థినులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన దోమతెరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ అబ్దుల్ కరీం, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థినులకు దోమతెరలను అందజేశారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు దోమతెరలను తప్పనిసరిగా ఉపయోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సి ఎచ్ రామలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థినులు ఆరోగ్య నియమాలను పాటిస్తూ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నామినేషన్ కేంద్రాల ఏర్పాటు

బనగానపల్లె , నవంబర్ 13, పల్లెవెలుగు గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్లు




నామినేషన్లు వేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగరాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బనగానపల్లె మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు, వార్డు మెంబర్లు నామినేషన్లు వేసేందుకు 9 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ అభ్యర్థులు ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు వేయాలన్నారు. యాగంటి పల్లె సచివాలయంలో యనకండ్ల, ఎర్రగుడి, మీరాపురం గ్రామపంచాయతీ అభ్యర్థులు, వార్డు మెంబర్లు నామినేషన్ వేయాలన్నారు .టంగుటూరు సచివాలయంలో టంగుటూరు, అప్పలాపురం, అభ్యర్థులు ,పాతపాడు సచివాలయంలో పాతపాడు, పసుపల ,క్రిష్ణగిరి, చిన్నరాజుపాలెం తాండ అభ్యర్థులు, ఇల్లూరు కొత్తపేట సచివాలయంలో ఇల్లూరు కొత్తపేట ,తమ్మడపల్లె, మిట్టపల్లె అభ్యర్థులు ,నందవరం సచివాలయంలో నందవరం ,వెంకటాపురం అభ్యర్థులు నామినేషన్లు వేయాలన్నారు. నందివర్గం సచివాలయంలో నందివర్గం ,తిమ్మాపురం ,రామతీర్థం అభ్యర్థులు, పలుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పలుకూరు మేజర్ గ్రామపంచాయతీ అభ్యర్థులు, వార్డు మెంబర్లు నామినేషన్లు వేయాలన్నారు. పలుకూరు సచివాలయం-2 లో బీరవోలు, చెరువు పల్లె, రామకృష్ణాపురం అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం



బనగానపల్లె, నవంబర్ 13, పల్లెవెలుగు పట్టణంలోని తెలుగు పేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .ప్రతాప్, కే.ఎం. నాగరాజు లు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా హెచ్ఎం ఎన్ .ప్రతాప్ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రిగా చాచా నెహ్రూ చేసిన సేవలు అమోఘం అన్నారు . స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, భారత తొలి ప్రధానిగా భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టి దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి సాధించినట్లు తెలిపారు.చాచాజీ కి పిల్లలంటే మహా ఇష్టమని , ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. నెహ్రూ అడుగుజాడల్లో విద్యార్థులందరూ నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.ఎం .నాగరాజు, ఎం. పుష్పలత, అబ్దుల్ షరీఫ్, టీ. అబ్దుల్లా, ఎస్ .జె.బధు నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవం



బనగానపల్లె, నవంబర్ 13, పల్లెవెలుగు మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు . శుక్రవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల ఆధ్వర్యంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు

రాజమండ్రి మేయర్ పదవి మాదిగలకు కేటాయించాలి


రాజమహేంద్రవరం, నవంబర్ 13 (పల్లె వెలుగు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాదిగలకు దశాబ్దాలుగా తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించడం లేదని, అధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ మున్నంగి నాగరాజు డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ బృందం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌కు వినతిపత్రం అందజేసింది. జిల్లా ఏర్పడినప్పటి నుంచి మాదిగలకు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లా పరిషత్, మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవుల్లో ప్రాతినిధ్యం దక్కలేదన్నారు. దశాబ్దాలుగా వివిధ పార్టీలు అధికారంలోకి వచ్చినా అవకాశాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ జనాభాలో గణనీయమైన వాటా ఉన్న తమకు రాజమహేంద్రవరం మేయర్ పదవి కేటాయించాలని కోరారు. ఈ పదవి ఎస్సీ జనరల్ కేటగిరీకి రిజర్వ్ అయినందున, మాదిగ వర్గానికి చెందిన తగరం సురేష్ పేరును పరిశీలించాలని పీవీఎన్ మాధవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ఎమ్మార్పీఎస్ కృతజ్ఞతలు తెలిపింది. అవకాశాలకు దూరమైన వర్గానికి అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయమని డాక్టర్ నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, జిల్లా ఇన్‌చార్జి బయ్యారపు రాజేశ్వరరావు మాదిగ, కోనసీమ జిల్లా ఇన్‌చార్జి డాన్ సూరి మాదిగ, కాకినాడ జిల్లా ప్రతినిధి పసుపులేటి చిన్నబాబు మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గెడ్డం వినోద్ మాదిగ, వైరాల రమేష్ మాదిగ, రాచర్ల సుధాకర్ మాదిగ, పెదపూడి ఎల్లారావు మాదిగ, కూరాకుల రాజు మాదిగ, యార్లగడ్డ సతీష్ మాదిగ, ముప్పిడి దానియేలు మాదిగ, కొమ్ముకూరి వీరబాబు మాదిగ, సిర్రా కృష్ణ మాదిగ, మర్లపూడి ఏసుదాస్ మాదిగ, దాసరి నాని, గాలింకి రాము మాదిగ పాల్గొన్నారు

నియోజకవర్గ ప్రజలకు నాగుల చవితి శుభాకాంక్షలు

కొవ్వూరు, నవంబర్ 13 పల్లె వెలుగు దీపావళి



పండుగ జరుపుకున్న నాలుగు రోజుల తర్వాత వచ్చే నాగుల చవితి వ్యవసాయదారులతో విడదీయరాని అనుబంధం ఉన్న పండుగ అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం జరుపుకోనున్న ఈ పండుగను నియోజకవర్గ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ నాగుల చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఉదయం 6:05 గంటల నుంచి 8:20 గంటల వరకు, అలాగే 9:10 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పుట్టలో పాలు పోయడానికి అనువైన శుభ సమయాలని పండితులు సూచించినట్లు ఎమ్మెల్యే వివరించారు. జాతకంలో సర్ప దోషం, కాలసర్ప దోషం, రాహు కేతు దోషాలు ఉన్నవారు ఈ పర్వదినాన పుట్టలో పాలు పోయడం వల్ల ఆయా దోషాలు తొలిగిపోయి జీవితంలో ఎదురయ్యే ఆటంకాలు దూరమవుతాయని పండితులు చెబుతున్నారని ఆయన గుర్తు చేశారు. సంతానలేమితో బాధపడే దంపతులు భక్తిశ్రద్ధలతో నాగేంద్రుడిని పూజించి పుట్టలో పాలు పోస్తే సత్సంతాన భాగ్యం కలుగుతుందనే ప్రగాఢ నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. పుట్టలో పాలు పోసిన అనంతరం ఆ పుట్ట మట్టిని ప్రసాదంగా తీసుకుని నుదుట, చెవులకు పెట్టుకుంటే చెవి, చర్మ వ్యాధులు దరిచేరవని భక్తులు విశ్వసిస్తారని ఆయన తెలిపారు. కుటుంబ రక్షకుడిగా భావించే నాగేంద్రుడికి ఈ రోజున పాలు, చలిమిడి, చిమ్మిలి నైవేద్యంగా సమర్పించడం వల్ల కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని ఆయన ప్రార్థించారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం నాయకులు పోటీలో ఉన్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న తెలుగుదేశం అభ్యర్థులను ప్రజలంతా ఆశీర్వదించి, అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి జరుపుకోవాలి : తలారి వెంకట్రావు

కొవ్వూరు, నవంబర్ 13 పల్లె వెలుగు నాగుల




చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు కోరారు. శుక్రవారం జరుపుకునే ఈ పండుగ విశిష్టతను వివరిస్తూ ఆయన నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 6:05 నుంచి 8:20 గంటల వరకు, తిరిగి 9:10 నుంచి 12:00 గంటల వరకు పుట్టలో పాలు పోయడానికి అనువైన సమయాలని సూచించారు. సర్ప, కాలసర్ప, రాహుకేతు దోషాలు ఉన్నవారు పుట్టలో పాలు పోయడం వల్ల ఆటంకాలు తొలగిపోతాయని, సంతానలేమితో బాధపడేవారికి నాగేంద్రుడి ఆశీస్సులతో సత్సంతానం కలుగుతుందని పండితులు చెబుతున్నారని పేర్కొన్నారు. పుట్టలో పాలు పోసిన తర్వాత ఆ మట్టిని ప్రసాదంగా తీసుకుని నుదుట, చెవులకు పెట్టుకుంటే చర్మ వ్యాధులు దరిచేరవని భక్తుల విశ్వాసం అన్నారు. పాలు, చలిమిడి, చిమ్మిలి నైవేద్యంగా సమర్పించి ఆ సుబ్రహ్మణ్య స్వామిని ప్రార్థించడం ద్వారా నియోజకవర్గ ప్రజలకు, కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్సీపీ బలపరిచిన నాయకులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తలారి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి (యాక్టివిటీ) మరియు స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రెటరీ గూడా విజయరాజు, మాజీ ఎంపీపీ పోసిరాజు, మాజీ జెడ్పీటీసీ బండిడ్రి శ్రీలేఖ, సీనియర్ నాయకులు బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, తాళ్లపూడి మండల ఉపాధ్యక్షులు కొసన శివ శంకర్, నాయకులు జూపాకుల రాజు, ఇర్లపాటి కిరణ్, మైగాపుల ఆంజనేయులు, వి. శ్రీను తదితర వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వాడపల్లి ఆలయంలో ఘనంగా మనవాళ

మహాముని తిరునక్షత్ర వేడుకలు

వాడపల్లి, నవంబర్ 13 పల్లె వెలుగు కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి భూసమేత వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఉన్న ఆళ్వారుల వద్ద మనవాళ మహాముని ఐదవ రోజు తిరునక్షత్ర వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా ఆలయ సంప్రదాయాల ప్రకారం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సందడి మధ్య ఆలయ ప్రాంగణంలో



కన్నుల పండువగా ప్రాకారోత్సవం జరిపించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్వామివారి భక్తులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు



కష్టపడే ప్రతి నాయకుడికి టీడీపీలో సముచిత స్థానం, షేక్ రుస్తుంబాబు

వినుకొండ మున్సిపల్ చైర్మన్ షమీం ఖాన్‌కు ఘన సత్కారం

వినుకొండ, నవంబర్ 13 పల్లె వెలుగు పల్నాడు జిల్లా వినుకొండ పట్టణ



మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన కూటమి అభ్యర్థి, మైనారిటీ నాయకులు షమీం ఖాన్‌ను గుంటూరు జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ రుస్తుంబాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన షమీం ఖాన్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం షేక్ రుస్తుంబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చిత్తశుద్ధితో, నిస్వార్థంగా పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ బాబులు పార్టీ కోసం కష్టపడే వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ వారి వారి స్థాయికి తగినట్లుగా బాధ్యతలు అందించి ప్రోత్సహించే గొప్ప సంస్కృతి కేవలం టీడీపీకే సొంతమని ఆయన కొనియాడారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవ చేసే వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వల్లంశెట్టి వీరయ్య, షేక్ మస్తానువాలి తదితరులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్,

వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైతే భారీ ప్రోత్సాహకాలు.

☛జనాభా ప్రాతిపదికన రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు నగదు ప్రోత్సాహకం.

☛గ్రామాల్లో సామరస్యం, ఐక్యత, సమష్టి భాగస్వామ్యంతో కూడిన పాలనకు ప్రోత్సాహం.

☛ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకే ప్రభుత్వ ప్రోత్సాహకం వర్తింపు.

☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గ్రామాల్లో సామరస్యం, ఐక్యత, పరస్పర సహకార భావనను పెంపొందించి, ఎన్నికల సమయంలో తలెత్తే వర్గ విభేదాలు, వివాదాలను తగ్గించడంతో పాటు ఏకాభిప్రాయంతో కూడిన స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందించే ఏకగ్రీవ ఎన్నికల ప్రోత్సాహక నగదును గణనీయంగా పెంచిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

2026 సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు గ్రామ పంచాయతీలోని అన్ని వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన పెంచిన ప్రోత్సాహక మొత్తాలను అందించాలని ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి. నెం.1111 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. పెంచిన ప్రోత్సాహక నగదు వివరాలు: 1)5,000 వరకు జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షలు.

2)5,001 నుంచి 10,000 వరకు జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.25 లక్షలు.

3)10,000కు పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.50 లక్షలు. గతంలో 2,000 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షలు, 2,001 నుంచి 5,000 వరకు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 లక్షలు, 5,001 నుంచి 10,000 వరకు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15 లక్షలు, 10,000కు పైగా జనాభా కలిగిన పంచాయతీలకు రూ.20 లక్షల చొప్పున ప్రోత్సాహకం అందించేవారని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ మొత్తాలను పెంచుతూ నూతన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

ప్రోత్సాహకానికి వర్తించే నిబంధనలు:

సర్పంచ్ పదవితో పాటు గ్రామ పంచాయతీలోని అన్ని వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు సంబంధిత చట్టాలు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించిన గ్రామ పంచాయతీలకు మాత్రమే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. నగదు విడుదలకు ముందు సంబంధిత అధికారులు ఆయా గ్రామ పంచాయతీల అర్హతను పరిశీలించి ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు.

ప్రభుత్వం మంజూరు చేసే ప్రోత్సాహక మొత్తాన్ని సంబంధిత గ్రామ పంచాయతీల పరిధిలో ఆమోదించిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించి నిర్దేశించిన ఆర్థిక, లెక్కల నిర్వహణ, ఆడిట్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పదవీకాలంలో ఈ మొత్తాన్ని దశలవారీగా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే సమయంలో, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే చట్టబద్ధమైన హక్కు ఉంటుందని, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, స్వతంత్రంగా వినియోగించుకునే హక్కుకు ఈ పథకం ఎలాంటి భంగం కలిగించదని స్పష్టం చేశారు.

గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

ఏకగ్రీవ ఎన్నికల ద్వారా లభించే ప్రోత్సాహకాలపై గ్రామ పంచాయతీలు, గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల వివరాలను జనాభా వర్గాల వారీగా సేకరించి, అవసరమైన ఆర్థిక నిధుల అంచనాలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు సమర్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ ప్రోత్సాహక పథకం 2026 సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు మాత్రమే వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

విద్యాసంస్థల సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణం

డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలి -- సిపిఐ

బనగానపల్లె, నవంబర్ 13, పల్లెవెలుగు



చేయడం దారుణమని సిపిఐ మండల కార్యదర్శి ఏ. శివయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రవ్వల కొండమీద మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, బీసీ హాస్టళ్ళకు సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ను సిపిఐ మండల కార్యదర్శి ఏ శివయ్య ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి, నాయకులు కొత్తూరు మతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ వందల కుటుంబాలు నివసించే పట్టణంలోని రవ్వలకొండ వద్ద ఉన్న మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, బీసీ హాస్టల్‌కు కూతవేటు దూరంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రాంతంలో, 1,000 మంది విద్యార్థులు చదువుకుంటున్న విద్యాసంస్థల సమీపంలో చెత్తను డంప్ చేసే యార్డ్ ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్లాస్టిక్ రహిత బనగానపల్లె నిర్మాణం కోసం కృషి చేస్తుంటే, మరోవైపు గ్రామపంచాయతీ అధికారులు విద్యాసంస్థల సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో విద్యార్థులు దుర్వాసన భరించలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ గురించి అధికారులకు కనీస బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఈ సమస్యపై మండల విద్యాశాఖ అధికారులు కూడా స్పందించకపోవడం దారుణమని అధికారుల్లో స్పందించి డంపు యార్డ్ ను ఎత్తివేసి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి, విద్యార్థులు, స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థల సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను తొలగించి, ప్రత్యామ్నాయ స్థలంలో ఏర్పాటు చేయాలన్నారు.

ఎన్నికల సేవలకు నగదు కానుక.. ఏ కేటగిరీకి ఎంతంటే?

రోజుకు రూ.400 నుంచి రూ.1,000 వరకు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మున్సిపల్ ఎన్నికల అథారిటీ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఈ నెల 12న ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం రిటర్నింగ్ అధికారులకు రోజుకు రూ.1,000 చొప్పున 20 రోజులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు రోజుకు రూ.800 చొప్పున 20 రోజులు చెల్లిస్తారు. ఎన్నికల అధికారులకు రోజుకు రూ.1,000 చొప్పున 15 రోజులు, అదనపు ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులకు రోజుకు రూ.800 చొప్పున 15 రోజులు అందజేస్తారు.



ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారితోషికం ప్రకటించింది.

మున్సిపల్ ఉద్యోగుల్లో గెజిటెడ్ అధికారులకు రోజుకు రూ.1,000, సీనియర్ అసిస్టెంట్ స్థాయి వరకు నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు రూ.800, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు కార్యదర్శులకు రూ.600, ఇతర సిబ్బందికి రోజుకు రూ.400 చొప్పున 15 రోజుల పాటు పారితోషికం చెల్లిస్తారు. మాస్టర్ ట్రైనర్లకు విధులకు హాజరైన వాస్తవ రోజుల ప్రకారం రోజుకు రూ.800 అందజేస్తారు.

రాష్ట్రంలోని మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించిన 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల విధులు నిర్వర్తించి, వాస్తవంగా సేవలందించిన అర్హులైన సిబ్బందికి ఈ పారితోషికం వర్తిస్తుంది. సంబంధిత మున్సిపాలిటీల సాధారణ నిధుల నుంచి నిబంధనల ప్రకారం చెల్లింపులు చేపట్టాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

వైస్ చైర్‌పర్సన్ రేసులో వేణుగోపాల్.

మైనారిటీ కౌన్సిలర్ల మద్దతు కోసం ప్రయత్నాలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు టీడీపీ కౌన్సిలర్లు పోటీలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుండగా, తాజాగా 15వ వార్డు బీజేపీ కౌన్సిలర్ పబ్బతి వేణుగోపాల్ కూడా రేసులోకి వచ్చినట్లు తెలుస్తోంది.

పద్మావతి నగర్ 15వ వార్డు నుంచి వైసీపీ అభ్యర్థి బైసాని రమేష్‌పై విజయం సాధించిన వేణుగోపాల్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలో మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇందులో భాగంగా శుక్రవారం పలువురు మైనారిటీ కౌన్సిలర్లను మర్యాదపూర్వకంగా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది.



టీడీపీ అధిష్టానం నిర్ణయమే తమ నిర్ణయమని ఆ పార్టీ కౌన్సిలర్లు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. పెద్దల ఆశీస్సులతోనే కౌన్సిలర్లను కలుస్తున్నట్లు వేణుగోపాల్ చెబుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే జిల్లా బీజేపీ నేతలతో కలిసి రాష్ట్రస్థాయి పార్టీ నాయకులను కూడా ఆయన కలిసినట్లు తెలుస్తోంది. దీంతో నంద్యాల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఎన్నికపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బనగానపల్లె, నవంబర్ 13,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణం లోని రవ్వలకొండ ఏ. పి





మోడల్ స్కూల్ బనగానపల్లె లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, వారిలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సి ఎచ్ రామలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల ఎస్ ఎమ్ సి చైర్మన్ అక్తర్ అలీ బేగ్, వైస్ చైర్మన్ షాహిన్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికీ బహుమతులను ప్రిన్సిపాల్, ఎస్ ఎమ్ సి చైర్మన్, వైస్ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బాలల దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.

తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు -బ్రహ్మానంద చారి

బనగానపల్లె, నవంబర్ 13,పల్లెవెలుగు బనగానపల్లె మండలం చెరుపల్లె గ్రామంలోని శ్రీ సాయి విద్యా మందిర్ స్కూల్ నందు శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జే ఎస్



ఎస్ బ్రహ్మానంద చారి నైతిక విలువల విశిష్టత తల్లిదండ్రులకు పాదపూజ చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ముందుగా సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని అలాగే పెద్దలను తల్లిదండ్రులను అవ్వ తాత జేజి జేజి నాయనను ప్రతి ఒక్కరు గౌరవించాలని కానీ ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదలడం బాధాకరమని ఈ విషయాన్ని మీ పిల్లలు గమనిస్తారని రేపు భవిష్యత్తులో మీరు కూడా ఇలాంటి ఎదుర్కోవచ్చని బ్రహ్మానందచారన్నారు పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ మా పాఠశాలలో క్రమశిక్షణ నైతికలువలకు విద్యార్థులకు ప్రాధాన్య తీస్తున్నామన్నారు హెచ్ ఎం భాను ప్రకాష్ మాట్లాడుతూ విద్యా విశిష్టతని వివరించారు పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ క్రమశిక్షణ విలువ తెలిపారు అనంతరం చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు అనంతరం తల్లిదండ్రులకు గురువులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యా మందిర్ కరస్పాండెంట్ వేణుగోపాల్ డైరెక్టర్ కృష్ణవేణి హెచ్ఎం భాను ప్రకాష్ ఉపాధ్యాయులు లక్ష్మీదేవి వెంకటమ్మ మానస మాధవి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com